సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు

● మార్కెట్ యార్డు కమిటీ తీర్మానం

అలంపూర్: ప్రతి రైతు పండించిన పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయిద్దామని మార్కెట్ యార్డు కమిటీ తీర్మానించింది. శనివారం అలంపూర్ చౌరస్తాలోని యార్డులో మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ దొడ్డెన్న, వైస్ చైర్మన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తున్న పత్తి వివరాలపై చర్చించారు. సీసీఐ కేంద్రంలో వెయ్యిమంది రైతులకు చెందిన పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు రూ.23 కోట్ల 65లక్షల 83వేలు చెల్లించామన్నారు. 73మంది రైతులకు డబ్బులు చెల్లించాల్సి ఉందని మార్కెట్ కార్యదర్శి ఎల్లస్వామి తెలిపారు. సీసీఐ కొనుగోళ్లలో అర్హులైన రైతులకు అన్యాయం జరుగుతుందని మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయకపోతే కమిటీ ఉండి ఏం లాభమని ప్రశ్నించారు.



మార్కెట్ కమిటీ సమావేశంలో నివేదిక చదువుతున్న కార్యదర్శి ఎల్లస్వామి

విధులపై నిర్లక్ష్యం ఉండవద్దన్నారు. కార్యదర్శి మాట్లాడుతూ.. దళారుల మాయజాలం అని అన్నారు. ఎవరితో ఒక్క రూపాయి తీసుకోలేదని బదులిచ్చారు. అలా చేసి ఉంటే తన ఉద్యోగానికి రాజీనామా చేస్తానని సమాధానమిచ్చారు. మార్కెట్ యార్డ్ స్థలాన్ని సర్వే చేయించాలని చైర్మన్ సూచించారు. మార్కెట్ స్థలం కబ్జాకు గురవుతుందని ప్రహరి నిర్మాణం చేపడదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

ఆదిశిలా క్షేత్రం జాతరకు ఏర్పాట్లు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి జాతర ఏర్పాట్లను శనివారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను పరిశీలించారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. వాహనాల పార్కింగ్, భక్తుల క్యూలైన్, జాతరలో దుకాణాల ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ టనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతకు ముందు ఆదిశిలా క్షేత్రంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మల్దకల్ ఎస్ఐ నందీకర్ ఉన్నారు.



మల్దకల్‌లో జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ టంగుటూరి శ్రీను

విశ్వశాంతి స్కూల్‌కు ఎడ్యుకేషన్ ఎక్స్‌పో అవార్డు



కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న మురళీధర్ రెడ్డి

అలంపూర్ : అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి పాఠశాలకు ఎడ్యుకేషన్ ఎక్స్‌పో అవార్డు దక్కినట్లు ఆ విద్యాలయాల డైరెక్టర్ మురళీరెడ్డి తెలిపారు. హైదరాబాదులో రాష్ట్ర గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ (టీఆర్ఎస్ఎంఏ) అధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న పాఠశాలలకు ఎడ్యుకేషన్ ఎక్స్‌పో అవార్డు ప్రదానం చేసినట్లు మురళీ తెలిపారు. అవార్డును అందుకున్న యాజమాన్యానికి పలువురు అభినందనలు తెలిపారు.

క్షుప్తంగా

12 నుంచి మండల సీఎం కప్ క్రీడాపోటీలు

మానవపాడు: మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్‌లో పోటీలు ఉంటాయని అన్నారు. 14 సంవత్సరాల నుంచి 18 ఏళ్ల లోపు బాలబాలికలు పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. క్రీడాపోటీల్లో పాల్గొనదలచినవారు ఆయా గ్రామాల క్రీడాకారులు పంచాయతీ కార్యదర్శి, పీఈటీ తిరుపతన్నకు సంప్రదించాలని సూచించారు.

108 అంబులెన్స్ మంజూరు

అలంపూర్ రూరల్: మండల ప్రజలకు ప్రభుత్వం 108 అంబులెన్స్‌ను మంజూరు చేసినట్లు పైలట్ శ్రీశైలం, ఈఎంటీ నవీన్ తెలిపారు. శనివారం జోగుళాంబ సన్నిధిలో వాహనానికి వారు పూజలు నిర్వహించారు. 108 ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలింగ్‌స్టేషన్ల జాబితా విడుదల



అయిజ: మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు సంబంధించిన మొత్తం 270 ముసాయిదా పోలింగ్‌స్టేషన్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటయ్య జాబితాను విడుదల చేసి మాట్లాడారు. వివిధ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు నోటీస్ బోర్డులో ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను అతికించారు.

దీపక్ ప్రజ్ఞాను సన్మానించిన నాయకులు



అయిజ: రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన దీపక్ ప్రజ్ఞాను శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా దీపక్ ప్రజ్ఞా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తానని అన్నారు. ప్రతి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యర్తలు సహకారం అందించాలని కోరారు. నాయకులు ఆర్.శ్రీధర్, మద్దిలేటి, దేవేంద్ర, దేవరాజు, మైనర్ బాబు, పాండురంగ, హనుమన్న పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి మెట్ల పూజ



అయిజ: పట్టణ సమీపంలోని కట్టకింది తిమ్మప్పస్వామి ఆలయంలో శనివారం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి భక్తులు మెట్ల పూజ చేశారు. దానికి ముందు ఆలయ అర్చకులు ఆలయంలో స్వామివారి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెట్ల పూజకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ వారు భక్తులకు భోజనవసతి కల్పించారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

అలంపూర్ రూరల్: మండలంలోని ఊట్కూర్ గ్రామంలో కన్నెస్వామి నరహరి నర్సింహం ఇంట్లో శనివారం ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించారు. లక్ష్మీనారాయణ, ఎల్లయ్య, రఘు, నర్సింహ గురుస్వాముల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. వినాయకుడికి, కుమార స్వామికి, లక్ష్మీ దేవికి, అయ్యప్ప స్వామి చిత్రపటాలకు అష్టోత్తరనలను ఎల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప స్వామి పదినెట్టంబడి పడిని అందంగా అలంకరించారు. అయ్యప్ప మాలధారుల భజనలతో ఆప్రాంతం మార్మోగిపోయింది. పూజ అనంతరం మాలధారులకు, భక్తులు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు ఆనంద్, విజయ్ కృష్ణ, భాస్కర్‌గౌడ్, రఘుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

● ఎంపీ మల్లురవికి వినతి

గట్టు : చిన్నోనిపల్లె నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూలు ఎంపీ మల్లురవికి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఎంపీకి నిర్వాసితులు వీరేష్, రాఘవేంద్ర, మల్లేష్, నర్సింహులు, వీరేష్ ఎంపీని కలిశారు. 101ప్యాకేజీలో భాగంగా నిర్మించిన చిన్నోనిపల్లె రిజర్వాయర్‌లో 250ఇళ్లు, 2500 ఎకరాల భూములను 350 కుటుంబాలు కోల్పోయినట్లు నిర్వాసితులు తెలిపారు. నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో, భూ కబ్జాలు, దౌర్జన్యం వలన తాము సర్వం కోల్పోయినట్లు నిర్వాసితులు వాపోయారు. పునరావాస కేంద్రంలో పాఠశాల భవనాన్ని పూర్తి చేయించాలని, డ్రెయినేజీ వ్యవస్థ, తాగునీటి వసతులను కల్పించాలని ఎంపీని కోరారు.



ఎంపీ మల్లురవికి వినతి పత్రాన్ని అందజేస్తున్న చిన్నోనిపల్లె నిర్వాసితులు

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

● దీక్షా శిబిరానికి వివిధ సంఘాలు సంఘీభావం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు హనుమంతునాయుడు

గద్వాలటౌన్ : జిల్లాలోని విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తమ జీవితాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శనివారం రెండో రోజు కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు పీఆర్‌టీయూ, జీటీఏ, తపస్, ఎస్‌టీయూ, యూటీఎఫ్, పీడీఎస్‌యూ సంఘం నాయకులు వేరువేరుగా మద్దతును ప్రకటించారు. కేజీబీవీ సీఆర్‌టీలు, సీఆర్పీలు, డీఎల్ఎంటీ, సీసీఓ, పీటీఐ, యూఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్లకార్డులు చేతబట్టి దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు మాట్లాడారు. 20 ఏళ్లుగా పనిచేస్తూ గురుకులాలతో సమానంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నా శ్రమకు తగిన వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించకుంటే ప్రభుత్వంపై సమరం సాగిస్తామని హెచ్చరించారు.ప్రతి ఉద్యోగికి జీవిత బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కృష్ణ, నర్సింహులు, నరేష్, తిమ్మప్ప, వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మణ్, గౌరీ శంకర్, రాజు, రఘు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు హుస్సేనప్ప, గోపాల్, జనార్దన్, ఖాజా, సమి, శ్యామ్, శ్రీనివాసులు, శేషన్న, రామంజనేయులు, యువరాజు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రులకు భవనాలు నిర్మించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

గద్వాల అర్బన్: ప్రభుత్వాసుపత్రులకు సొంత భవనాలను నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేరు నర్సింహ్మ డిమాండ్ చేశారు. శనివారం గద్వాల మండల తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లిలో అనేక ఏళ్లుగా ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతూనే ఉందన్నారు. జిల్లా కేంద్రంలో బుర్దపేట, రాంనగర్, ఒంటిల పేట కాలనీల్లో అద్దెభవనాల్లో అసుపత్రులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే భవన నిర్మాణాలు చేపట్టాలని హెచ్చరించారు. లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున్ ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గంజిపేట ఆంజనేయులు, ఖాజామీర్, ఇనాయత్ పాషా, వినోద్‌కుమార్ ఉన్నారు.

సీఎం చిత్రపటానికి హోంగార్డుల పాలాభిషేకం

గద్వాల క్రైం: జిల్లా సాయుధ బలగాల కార్యాలయంలో హోంగార్డులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం హోంగార్డుల వేతనం పెంపు, వీక్లీ ఆలవెన్స్, ప్రమాద వశాత్తు మరణించిన హోంగార్డు కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి మెరుగైన వైద్య సహాయాన్ని హోంగార్డులకు అందిస్తున్నట్లు, వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హోం గార్డులు రాజేష్, ప్రకాష్, క్రిష్ణ, నిజాం, శ్రీనివాసులు, యుగేందర్ తదితరులు ఉన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న హోంగార్డులు

అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి



మల్దకల్‌లో అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫామ్‌లు అందజేస్తున్న సీడీపీఓ

మల్దకల్ : అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సీడీపీఓ హేమలత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బరువు, ఎత్తు తక్కువగా ఉన్న చిన్నారులకు పోషకాలను అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా గర్భిణీ, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజరు యామినీ, వాసంతి, సంధ్యారాణీ, వెంకటేశ్వరమ్మ, తెల్లమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తే ఫిర్యాదు చేయండి



శాంతినగర్ : బాలికలను, మహిళలను ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే 1098, 100 నంబర్లకు ఫోన్ చేయాలని షీటీం సభ్యులు దివ్య సూచించారు. శనివారం వడ్డేపల్లి పుర పరిధిలోని శాంతినగర్ రాఘవేంద్ర పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా షీటీం సభ్యులు మాట్లాడారు. విద్యార్థినులపై వేధింపులకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శేషన్న, షీటీం సభ్యులు హనుమంతు, పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ, ఉపాధ్యాయులు, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ హనిమిరెడ్డి పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



కేటీదొడ్డి: విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలోని మండలంలోని పాఠశాలల హెచ్ఎంలకు, వంట ఏజెన్సీలకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. రోజురోజు మధ్యాహ్న భోజనానికి వాడే వంటపాత్రలను శుభ్రం చేసి విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. బియ్యాన్ని శుభ్రంగా కడిగి వంట చేయాలని, వంట గది చుట్టు పక్కల శుభ్రంగా ఉంచుకోవాలని వారి అవగాహన కల్పించారు. అనంతరం వంట ఏజెన్సీలకు ఆప్రాన్, క్యాప్, గ్లౌజ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, సీఆర్పీ యుగందర్, శివరాజ్, పాపయ్య తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కేటీదొడ్డి: మండలంలోని ఎర్సందొడ్డికి చెందిన నాగప్ప బైక్‌పై కుచినెర్ల నుంచి స్వగ్రామానికి వస్తుండగా.. నందిన్నె గ్రామానికి చెందిన కారు చింతలకుంట నుంచి నందిన్నెకు వస్తూ కుచినెర్ల చెరువు సమీపంలోని బైక్ ఢీకొట్టింది. దీంతో నాగప్ప తల, చేతికి బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గద్వాల ఆస్పత్రికి తరలించారు. శనివారం నాగప్ప సోదరుడు జనార్దన్ ఫిర్యాదు మేరకు కారు యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు.

ఆదర్శమూర్తుల అడుగుజాడల్లో నడవాలి

పెబ్బేరు: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను డా.శివార్చక విజయకుమార్ వారి బృందం సందర్శించారు. సత్యశోధన పాదయాత్రలో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులకు సత్యం, పుస్తక పఠనం, మితభాషణం, ఆత్మస్థైర్యం మొదలగు విషయాల గురించి స్ఫూర్తిదాయకమైన సందేశాలను వివరించారు. అంతేకాకుండా తెలంగాణలో చిరస్మరణీయమైన ఎందరో ఆదర్శమూర్తుల గురించి చెప్పడంతో పాటు వారి ఆదర్శాలను విద్యార్థులు అందరూ అనుసరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తూర్పింటి నరేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోండి

శాంతినగర్ : సీఎం కప్–24 క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆన్‌లైన్‌లో వారి పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. శనివారం వడ్డేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా పాఠశాలల పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను గుర్తించి వారు ఆటల పోటీల్లో పాల్గొనేందుకు అవగాహన కల్పించాలని కోరారు. సీఎం కప్ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఇచ్చిన లింక్ ద్వారా వారి పేర్లను నమోదు చేయించాలని పీఈటీలకు సూచించారు. ఈనెల 10, 11 తేదీల్లో క్రీడలు నిర్వహించబడతాయన్నారు.



పీఈటీలకు సూచనలిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ

కురువలకు తీవ్ర అన్యాయం

కేటీదొడ్డి: కురువ కులం వారికి బీసీ పేరు మీద చాలా ఏళ్ల నుంచి తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చి తీవ్ర అన్యాయం చేశారని కురువ సంఘం నాయకుడు మహదేవు విమర్శించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహదేవు మాట్లాడుతూ కురువలను మాదాసి, మాదారి కురువలుగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు కులగణన సర్వేలో నమోదు చేసుకున్న వివరాలను కంప్యూటర్‌లో సీడింగ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, గోకారప్ప, రంగప్ప, తదితరులు ఉన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కురువ సంఘం నాయకులు

కంపెనీపై చర్యలు తీసుకోవాలని వినతి



తహసీల్దార్‌కు వినపత్రం అందిస్తున్న ప్రజలు

ఎర్రవల్లి: మండల పరిధిలోని జింకలపల్లి సమీపంలో కాలుష్యాన్ని వెదజల్లి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు శనివారం తహసీల్దార్ నరేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, రైతులు తాగే నీటిని, పంట పొలాలను సైతం కలుషితం చేస్తున్న కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి, వీరన్న, సుధాకరెడ్డి, బండి గోవింద్, కాంతారెడ్డి, సంజీవనాయుడు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు ఉన్నారు.

ప్రతి విద్యార్థి నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

మల్దకల్ : ప్రతి విద్యార్థి చదువుతో పాటు తాను ఎంచుకునే రంగంలో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్ సూచించారు. శనివారం మల్దకల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన బాలసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువులో తన ప్రతిభ కనబరచి ఉత్తమంగా రాణించాలన్నారు. విద్యార్థుల్లో మానసిక వికాసం కలిగించేందుకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం కప్ గ్రామస్థాయిలో 7, 8తేదీల్లో, మండల స్థాయిలో 10, 11, 12వ తేదీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నాణ్యమైన భోజనం అందించాలి..

మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి హెచ్ఎం, వంట ఏజెన్సీలకు సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ జుబేర్‌మొయిద్దీన్ హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంట ఏజెన్సీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మల్దకల్ సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ సురేష్

బాబోయ్ పాములు

● భయభ్రాంతులకు గురైన కాలనీవాసులు

అలంపూర్ రూరల్ : అలంపూర్ పట్టణంలో సాలేవీధిలో పాముల సంచారం రోజురోజుకు ఎక్కువ అవుతోంది. శనివారం ఓ నాగు పాము గంట పాటు హల్‌చల్ చేస్తూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేసింది. తుంగభద్ర నదికి అనుకొని ఉన్న కోట గోడ సమీపంలో గల నిత్యం విషసర్పాలు సంచరిస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. పలుమార్లు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో పడిపోయిన ఇళ్లు ఉండటంతో అక్కడ పాములు పుట్టలను ఏర్పాటు చేసుకున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ అధికారులు స్పందించి పడిపోయిన ఇళ్ల యజమానులకు నోటీసులు పంపి ఆ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పలువురు కాలనీవాసులు కోరారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు.



అలంపూర్ సాలేవీధిలో సంచరించిన నాగుపాము

హమాలీల కూలి పెంచాలి

ఆత్మకూర్: మార్కెట్‌యార్డులో పనిచేస్తున్న హమాలీలకు కూలి రేట్లు పెంచాలని కోరుతూ టీయూసీఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ అధికారులకు డిమాండ్ నోటీసు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, రాజు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరల కారణంగా హమాలీల కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు. వెంటనే కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భగవంతు, మోహన్, కిరణ్, మనోజ్, హమాలీలు ఉన్నారు.